# చేయూత

- మీనాక్షి శ్రీనివాస్

నమస్కారం మాష్టారూ... బాగున్నారా?

ఎర్రటి ఎండలో కళ్ళు బైర్లు కమ్ముతుండగా చెమటలు కక్కుతూ బ్యాంక్‌లో అడుగుపెట్టిన సత్యం మాష్టారు, ఎవరూ... అంటూ తేరిపార చూశారు. ఎండలో వచ్చారు .... రండి యిలా ఫ్యాను కింద కూర్చుని కాసేపు సేద తీరుదురుగాని అంటూ తన సీటు దగ్గరకు తీసుకెళ్ళాడు గోపీ కృష్ణ.



మొదటి వారమేమో, బ్యాంక్ సహజంగానే క్రిక్కిరిసి వుంది... అందులోనూ అది పెన్షన్స్ ఎక్కువగా ఉన్న బ్రాంచి.

గ్లాసుడు చల్లని మంచినీళ్ళు గొంతులో పడ్డాక... ఫ్యాను గాలి కింద కాస్త సేద తీరాక ప్రాణం లేచి వచ్చింది సత్యం మాష్టారుకి.

నువ్వు... మీరు... గోపీ కదూ... అడిగాడు గోపీ కృష్ణను గుర్తుపట్టి. అవును మాస్టారూ...

గోపీనే.. ఇప్పుడు చెప్పండి. ఏమిటిలా వచ్చేరు. ఏమిటి పనీ.. అడిగాడు గోపీ చాలా ఆప్యాయంగా.

నువ్వు... యిక్కడ...

అవును కదూ.. నా గురించి చెప్పడమే మర్చిపోయాను. నేనీ బ్యాంకులో కొత్తగా వచ్చాను మాస్టారూ... ఎం.ఎస్ సి. అయిపోయాక డైరెక్ట్ ప్రొబెషనరీ ఆఫీసరు పరీక్ష రాసి ఈ బ్యాంక్‌లో ఉద్యోగంలో చేరాను. ఇక్కడకు బదిలీ మీద వచ్చాను. పది రోజులయింది. అన్నట్లు మీ ప్రవీణ్ ఏం చేస్తున్నాడు. మృదుల ఎలా వుంది. అన్నట్లుగానే పోలీస్ ఆఫీసర్ అయిందా లేదా?

ప్రవీణ్ కంప్యూటర్ ఇంజినీరింగ్ చదివి... అమెరికా వెళ్ళిపోయాడు బాబూ. అక్కడే సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా అదేదో పెద్ద కంపెనీలో పనిచేస్తున్నాడు.

కొడుకు ఎక్కడో దూరంగా ఉన్నాడన్న వ్యథ మాస్టారి గొంతులో పలికింది. ఇంకా మృదుల సంగతంటావా... అది డిగ్రీతోనే చదువాపేసింది... నీలాగే బ్యాంక్ పరీక్షలో సెలక్టయి కార్పొరేషన్ బ్యాంక్‌లో ఆఫీసర్‌గా చేస్తోంది.

అదేమిటి మాస్టారూ... నాకంటే, ప్రవీణ్ కంటే బాగా చదివేది.. ఎప్పుడూ నేను పోలీస్ ఆఫీసరవుతా... పోలీస్ ఆఫీసరవుతా అని గోల చేసేది... ఆశ్చర్యంగా అడిగాడు గోపీ... నిజమే అది చదువులో చాలా చురుకైనదే... కానీ ప్రవీణ్ చదువుతోటే చేతులెత్తేసిన నన్ను... యింకా బాధపెట్టడం యిష్టం లేక డిగ్రీతో చదువాపేసింది. ఎంత చెప్పినా వింది కాదు పిచ్చిపిల్ల. అన్నట్లు నీ పని పాడు చేస్తున్నానేమో... ఇదిగో ఈ ఇరవైవేలు ఈ లోనుకి జమచెయ్యి బాబూ అంటూ ఓ కాగితం... ఇరవై వేల రూపాయలు అందించారు మాస్టారు.

ప్రవీణ్ ఇంజినీరింగ్ చదువు కోసం ఇదిగో మీ బ్యాంక్‌లో ఎడ్యుకేషన్ లోను పెట్టా... ఈ బ్రాంచిలో ఇదివరకటి మేనేజరు నా శిష్యుడేలే. ఏదో నా మీద ఉండే అభిమానం, గౌరవంతో లోను యిప్పించాడు. వాడి చదువు అయిపోయింది. ఉద్యోగం వచ్చి అమెరికాలో సెటిల్ అవడం జరిగింది... కానీ యిదిగో ఈ లోనే యిలా మిగిలింది- మాస్టారి గొంతు భారమైంది.

నా పెన్షన్ కొంత అమ్మగా వచ్చిన డబ్బుతో కొన్ని బయటి బాకీలు తీర్చాను. ఇదిగా కొంతయినా లోను జమ చేద్దామని యిలా తెచ్చాను.

మరి ప్రవీణ్ డబ్బు పంపించడం లేదా?... విషయం అర్థమై సూటిగా అడిగాడు గోపీకృష్ణ.

వాడు... వాడు పంపేలోపు ఏదో కొంత తీరుతుంది కదాని అంటూ నీళ్ళు నమిలారు మాస్టారు.

తన కొడుకు రేవు దాటాక తెప్ప తగలేసిన నిజాన్ని పరాయి వ్యక్తికి చెప్పుకోలేకపోయారు.

మాస్టారూ... జాబ్‌లో చేరాక కూడా తాను రీపే చెయ్యకపోవడం నేరం. మీ వాడి అడ్రస్ యివ్వండి. అక్కడికే నోటీసు ఇస్తాం. కట్టకుండా ఎక్కడికి పోతాడో. మీరు వర్రీ అవకండి... కోపంగా అన్నాడు గోపీ.

వద్దు.. వద్దు... అలా చెయ్యొద్దు నాయనా... నా తల తాకట్టు పెట్టి అయినా మీ లోను తీర్చేస్తాను. నోటీసు యిస్తే కొడుకు ఉద్యోగం ఎక్కడ ఊడుతుందో, కొడుకు ఎక్కడ బాధపడతాడో అని ఆ తండ్రి హృదయం రెపరెపలాడింది.

నా మాట మీరు సరిగా అర్థం చేసుకోలేదు మాస్టారూ... నేనన్నది యిప్పుడు మీరు మీ లోను కట్టరని కాదు... తన కోసం అష్టకష్టాలు పడి... అప్పులపాలైన మిమ్మల్ని ఏ బాధ్యత లేకుండా వదిలేసి తన దారి తాను చూసుకోవడం ఎంత అన్యాయం... మీరు మాత్రం ఎక్కడి నుంచి తెచ్చి కడతారని నేను అంటున్నది.

సరేలే, బాబూ... నా తంటాలేవో నే పడతాను... ఇంక ఆ సంగతి వదిలెయ్ అంటున్న మాస్టారి మాటలతో మాట మార్చాడు గోపీకృష్ణ.

మృదుల బ్యాంక్‌లో చేస్తోందన్నారు. ఏ ఊళ్ళో వుందీ... పెళ్ళయిందా? అడిగాడు గోపీ.

మృదుల మాస్టారి తమ్ముడు గారి అమ్మాయి. చిన్నప్పుడే తల్లితండ్రులను పోగొట్టుకున్న మృదులకు తల్లీ, తండ్రీ తనే అయి పెంచారు సత్యం మాస్టారు. ఇంట ఆడదిక్కు లేకపోయినా

ప్రవీణ్‌నూ, మృదులనూ ఏ లోటూ తెలీకుండా పెంచుకొచ్చారు మాష్టారు.

ఈ వూళ్ళోనే చేస్తోంది నాయనా... నాకు ఆలనా... పాలనా అదే చూస్తోంది. దానికి పెళ్ళి చెయ్యాలి. అదొక్కటే యింక నాకు మిగిలిన బాధ్యత- అన్నాడు భారంగా.

మృదులకేమండీ బంగారం లాంటి అమ్మాయి. ఎవరయినా కళ్ళకద్దుకుని చేసుకుంటారు- ఓదార్పుగా అన్నాడు గోపీకృష్ణ.

ఎంత చదివినా... ఎంత అందంగా ఉన్నా... ఆడపిల్ల పెళ్ళంటే లక్షలు కావాల్సిన రోజులు... కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుందనీ ఏం చెప్పను... మన దగ్గర పెరిగిన పిల్ల... నీ చెల్లెలు పెళ్ళి చెయ్యాల్సిన బాధ్యత నీదిరా అని మాట వరసకంటేనే... మా ప్రవీణ్- 'లక్షలు ఖర్చు పెట్టి పెళ్ళి చెయ్యడానికి మనమేం జమీందార్లం కాదు... నా దగ్గర రాసులేం మూల్గడం లేదు. అదీగాక స్వంత చెల్లెళ్ళకే ఖర్చు చేయడం లేదిప్పుడెవరూ... మీరెక్కడ సత్తెకాలపు మనిషి. నా మీద రుద్దాలని చూడకండి... దానికి తగ్గవాడెవడో ఖర్చు లేకుండా చేసుకుంటే అప్పుడు జరిపించండి పెళ్ళి...' అన్నాడు.

చూశావా గోపీ... ఎంత స్వార్థమో... యిప్పటి పిల్లలు స్వార్థం ముందు పుట్టాక వాళ్ళు పుడుతున్నారు. మా తరం వాళ్లం తనతోబాటు నలుగురూ బాగుండాలని అనుకునే వాళ్ళం.. మరి యిప్పటి వాళ్ళు.. తమ సుఖం తమ సౌఖ్యం ... కనీసం తోడబుట్టిన వాళ్ళకైనా తమ ధనం, తమ సమయం, తమ సౌఖ్యం పంచలేకపోతున్నారు- బాధగా అన్నారు మాస్టారు.

మాస్టారూ... మృదుల గురించి మరేం వర్రీ అవకండి... తను చాలా మంచి పిల్ల... తనకు అంతా మంచే జరుగుతుంది- అన్నాడు గోపీ అప్పటికే ఒక నిశ్చయానికి వస్తూ.

నేను... నీ పని పాడు చేస్తున్నానేమో... ఇంక వెడతాను గోపీ... నా రశీదు... అన్నట్లు నేను సాధ్యమయినంత త్వరలో లోను పూర్తిగా కట్టేస్తాను. నువ్వు మాత్రం తొందరపడి అబ్బాయికేమీ నోటీసు అవీ యివ్వకు. అనవసరంగా వాడు యిరుకులో పడతాడు- అభ్యర్థనగా అన్నాడు సత్యం.

అదే మాష్టారూ... మీరు కన్నకొడుకు అన్న భావనతో అతనికేమీ అపకారం జరగకూడదని... తలకు మించిన భారం మోస్తున్నారు. మరి అంత చదువుకుని... అంత పెద్ద పొజిషన్‌కు వచ్చి కూడా... చిన్నప్పటి నుంచీ మీరు ఎలా పెంచారో, ఎంత కష్టపడి తనను చదివించారో కూడా మర్చిపోయి స్వార్థంతో అంత భారం మీమీద తోసేస్తే... ఈ వయసులో... రిటైరు అయి కూడా ఎలా మోస్తారు ఆ భారాన్ని... ఆవేశంగా అన్నాడు గోపీకృష్ణ.

అది సరేలే... చేసుకున్న వాళ్ళకు చేసుకున్నంత మహదేవ... అని నాకలా రాసిపెట్టుంది. పోనీలే వాడయినా సుఖంగా వుంటే అంతే చాలు. గోపీ



## తలదించుకోవాలా?

"... మహిళపై భూస్వామి పరమ కిరాతకంగా జరిపిన అత్యాచారం చూసి సభ్య సమాజం సిగ్గుతో తలదించుకుంది!"

సబ్ ఎడిటర్ రాసిన పై న్యూస్ ఐటం చూసిన సంపాదకుడు నండూరి రామమోహన రావు "అవునూ... ఆ భూస్వామి తప్పు చేస్తే మనం ఎందుకు తలదించుకోవాలి?" అని ఆశ్చర్యంగా అడిగారు.

-శ్యాంమోహన్

నువ్వొకసారి వీలు చేసుకుని మా యింటికి రాకూడదూ... ఇంతవాడివయినా... గుర్తుంచుకుని ఈ మాష్టారిని పలకరించావు... నాకెంతో సంతోషంగా వుంది... అన్నాడు. భలేవారే మాష్టారూ... యింత వాళ్ళం అయ్యాం అంటే అది మీ చలవే. మిమ్మల్నెలా మరచిపోతాం. సరే, నేను రేపు ఆదివారం మీ యింటికొస్తున్నాను. మరి ఏం స్పెషల్స్ చేయిస్తారో... అంటూ నవ్వేశాడు గోపీకృష్ణ.

మాష్టారు చాలా ఆనందించి తన అడ్రస్ వ్రాసిచ్చి మరీ మరీ రమ్మనమని చెప్పి వెళ్ళిపోయారు.

ఏవో ఆలోచనలు మదిలో రూపుదిద్దుకోగా చాలా హేపీగా ఫీల్ అయ్యాడు గోపీకృష్ణ.

ఆదివారం రానే వచ్చింది ఎంత వద్దనుకున్నా గోపీ మనసులో ఒకటే గాభరా... ఏదో తెలియని కంగారు... పదిన్నర సమయానికి ట్రిమ్‌గా తయారయి మాష్టారిచ్చిన అడ్రస్‌కు చేరాడు.

ఇల్లు ఈజీగానే దొరికింది. ఓ అందమైన ఆడపిల్ల యింటి పక్కగా వున్న ఖాళీ స్థలంలో బట్టలు ఆరేస్తోంది. ఆమెను మృదులగా గుర్తించాడు గోపీ.

అబ్బ... ఎంత అందంగా ఉందో... ఈమె తనను పెళ్ళాడటానికి అంగీకరిస్తే నిజంగా తను అదృష్టవంతుడే... అందానికి అందం... మంచి చదువు... ఉద్యోగం అన్నింటికంటే తనకు ఓ జీవితాన్ని యిచ్చిన మాష్టారి భారం పంచుకోగల్గినవాడవుతాడు. మృదులనే చూస్తూ... ఆలోచనలో పడ్డాడు గోపీ. ఎవరో అపరిచిత యువకుడు గేటు బయట నుంచుని తనను కళ్ళప్పగించి చూస్తుండేసరికి మృదులకు చాలా కోపం వచ్చింది. ఎవరో రోమియోగా భావించింది. చర చరా గేటు దగ్గరకు వచ్చి ఏయ్... మిస్టర్ ఏమిటలా గుడ్లప్పగించి చూస్తున్నావ్? ఏమిటి సంగతి? యించుమించుగా ఒళ్ళెలా వుంది అన్నంత తీవ్రంగా అంది. కోపంగా ఉన్న మృదులను చూస్తూనే ఆట పట్టించాలనిపించింది గోపీకి... ఆ... అందంగా వున్నారు కదాని చూస్తున్నా... నిర్లక్ష్యంగా జవాబిచ్చాడు గోపీ.

కోపంగా ఏదో అనబోయిన మృదులకు చటుక్కున గుర్తొచ్చింది బాబాయ్ చెప్పిన విషయం ... ఆ రోజు గోపీకృష్ణ వస్తాడన్న విషయం ... అందుకని సందేహంగా చూస్తూ... నువ్వు... మీరు గోపీకృష్ణ కాదు కదా... అంది.

ఎందుకు కాకూడదూ... నేను గోపీకృష్ణనే... నీకు.. మీకేమయినా అభ్యంతరమా... అల్లరిగా అడిగాడు ఆమెనే అనుకరిస్తూ... మృదుల అవేం పట్టించుకోకుండా ఆనందంగా గబగబా గేటు తీసింది... రండి... బాబాయ్ మీ కోసమే ఎదురు చూస్తున్నారు... మొన్నటి నుంచీ మీ కబుర్లే... అంటూ ఆనందంగా లోపలికి ఆహ్వానించింది.

నా కోసం ఎదురు చూస్తున్నది ఒక్క బాబాయేనా... కొంచెం నీరసంగా అడిగాడు. అతను అడిగిన తీరుకు ఫక్కున నవ్వింది మృదుల. బాబాయే కాదులెండి. నేను కూడా చూస్తున్నా... చిన్నప్పటి పేచీకోరు గోపీ యిప్పటి ఆఫీసరు గోపీకృష్ణ... ఎలా ఉంటారా అని...

ఎలా వున్నాను కళ్ళెగరేస్తూ కొంచెం గాభరాగా అడిగాడు...

అన్నింటికీ పేచీ పెట్టేవాడు చిన్నప్పుడు. ఎడ్డమంటే తెడ్డం... చదువు అంటే ఆమడ దూరం పరుగు... ఇరవై నాలుగ్గంటలూ ఆటలే ఆటలు... గోపీ వాళ్ళమ్మగారు గోలపెట్టని రోజు లేదు... స్కూలులో అందరితో ముష్టియుద్ధాలే... పుస్తకాలు చించెయ్యడమూ... అందరినీ కొట్టడమూ... స్కూలు మానేసి ఆటలాడటమూ ఒక్కటేమిటి అన్నీ వెధవ పనులే... వాళ్ళమ్మగారు కంటతడి పెట్టని రోజులేదు. అలాంటి వాడు యిప్పుడింత వాడయి... ఆఫీసరుగా బుద్ధిమంతుడిలా కనబడితే నేనే నమ్మలేకపోతున్నా... అన్నారు అక్కడికి వచ్చిన మాష్టారు.

అలాంటి నన్ను మంచి మాటలతో ఓ దారికి తెచ్చి... చదువుమీద శ్రద్ధ కలిగించి... యింత వాడయ్యేలా చేసింది మీరేననీ... మీకు నేను ఆజన్మాంతం ఋణపడి వుంటాననీ మా అమ్మ అనని రోజు లేదు మాష్టారూ... గొంతులో గౌరవం ఒదిగిపోయింది.

చాల్లే... అదంతా మీ అమ్మగారి అభిమానం...

చిన్నప్పుడు అల్లరి సహజమే... రా... రా...

వీధిలో నిలబెట్టే మాట్లాడేస్తున్నాం రండి... రండి... అంటూ మృదుల లోపలికి దారితీసింది.

అవునూ... ఏమిటి కొత్తగా అంత మర్యాదయిస్తున్నావ్... అండీ బెజవాడ రైలుబండీ... పెరట్లో పూలకుండీ అంటూ... రోజూ తెలిసిన మనిషితో మాట్లాడినట్లు చనువుగా అన్నాడు గోపీ.

ఏమిటితని అతి చనువు అనిపించినా, చిన్నప్పటి నేస్తం కదా నొచ్చుకుంటాడేమో అనీ, అందులోనూ బాబాయ్‌ని బాగా ఇంప్రెస్ చేసిన మనిషి కదా బాబాయ్ ఏమైనా అనుకుంటాడనీ... చిన్నగా నవ్వి మౌనం వహించింది మృదుల.

తన అతి చనువు మృదులకు ఇబ్బందిగానూ, అయిష్టంగానూ ఉందన్న విషయం గ్రహించాడు గోపీ.

ఈలోగా మాష్టారు రావడం... చిన్నప్పటి కబుర్లతో ఈ లోకమే మరచిపోయారు ముగ్గురూ. ప్రతి ఆదివారం గోపీకృష్ణ వాళ్ళింటికి రావడం, సాయంకాలం వరకూ కలసి గడపడం ఓ అలవాటైపోయింది.

ఏ రోజైనా కాస్త ఆలస్యం అయితే బాబాయితోపాటు మృదుల కూడా తనకు తెలియకుండానే ఎదురుచూసేది.

గోపీ, మృదుల పరస్పరం యిష్టపడుతున్నారనీ, వాళ్ళిద్దరినీ ఒకటి చేస్తే బాగుంటుందన్న ఆలోచన మాష్టారిలో కలిగింది.

వాళ్ళిద్దరితో ఆ విషయం విడివిడిగా మాట్లాడి... ఇద్దరికీ ఇష్టమయితే గోపీ వాళ్ళ అమ్మగారితో మాట్లాడతానని చెప్పారు సత్యం మాష్టారు. ఓ ఆదివారం యధాతథంగా గోపీ వచ్చాడు. వాళ్ళు కూర్చుని మాట్లాడు కుంటుండగా ప్రవీణ్ క్లాస్‌మేట్ ఫ్రెండ్ అయిన అజిత్ వాళ్ళింటికి వచ్చాడు. తనకూ అమెరికా ఛాన్స్ వచ్చిందనీ. వచ్చే నెలలో అమెరికా వెళ్ళిపోతున్నానని సత్యం మాష్టారికి చెప్పి వెళ్ళడానికి వచ్చేడు. ఆ వార్త వింటూనే మాష్టారి ముఖం వివర్ణమైపోయింది. కర్టెసీ కోసం అభినందనలు పలికినా... ముఖంలో దాగని అసంతృప్తి, అయిష్టత కొట్టొచ్చినట్లు

# సినీలు...

## అక్కినేని

లవర్‌ని పోగొట్టుకొని
లివర్‌ని పాడుచేసుకున్న దేవదాసు
ప్రేక్షకుడి నాలుకపై 'అ ఆ'లు రాసిన కాళిదాసు!

## బాపురే బాప్

తెలుగు అక్షరాలకి
దస్తూరీ తిలకం దిద్దిన ఆర్టిస్ట్
ప్రేక్షకుల గుండె తెరపై
వెండి నగిషీలు చెక్కిన హార్టిస్ట్!

## ఘంటసాల

సరిగమల టంకశాల
అతడు ఘంటసాల
భగవద్గీతని ధారబోసిన గానమయ్య!

## సావిత్రి

ఆమె సినీ కళామతల్లికి అర్పించిన పత్రి
ఎటు ఏడు తరాలు మర్చిపోలేని నవరసావిత్రి!

## బాలు

మీట నొక్కినట్టు మాటలు రాలు
పాటకి బంగారు చేవ్రాలు

## రీల్ లైఫ్

టైటానిక్ మునిగిపోవటం
రియల్ లైఫ్
ప్రొడ్యూసర్ని పైకి లేపటం
రీల్ లైఫ్!

## ఎన్టీఆర్

ప్రేక్షకులకు
దశావతారాల రూపం...
ప్రభుత్వాన్ని ప్రజల మధ్యకు తెచ్చిన
పదకొండో అవతారం!

-కె.వి. నరేందర్.

కనపడ్డాయి గోపీకి.

సూటిగా మాట్లాడటం అలవాటైన గోపీ అజిత్ ముఖంమీదే అడిగేశాడు. ఏమాశించి అమెరికా వెడుతున్నారు? మీరు వెళ్ళడం వలన మీ తల్లితండ్రులు మిమ్మల్ని, మీరు వాళ్ళనీ మిస్ అవరా అని. దానికి అజిత్... యిప్పటి యువతరం అంతా చెప్పే కారణాలే చెప్పాడు. పైగా అమెరికా ఛాన్స్ రావడం అనేది ఓ పెద్ద వరంలాగా... అదృష్టంలాగా పొంగిపోవడం గోపీ భరించలేకపోయాడు. ఇప్పటి యువత తమ చదువుల్నీ, తెలివితేటల్నీ అమెరికాకు తాకట్టు పెట్టడం, తమని తాము అమ్మేసుకోవడం చాలా దురదృష్టకరమనీ, అవమానకరమనీ, లక్షలు కాకపోయినా మన దేశంలో కూడా ముప్పై నలభై వేలు జీతాలుగా యిస్తున్న మంచి కంపెనీలు, ఉద్యోగాలు ఉండగా... అయిన వారిని, ముఖ్యంగా వృద్ధాప్యంలో ఆసరాగా నిలబడాల్సిన తల్లిదండ్రులను వారి ఖర్మానికి వదిలేసి పరాయి దేశం పట్టిపోవడం అమానుషమనీ వాదించాడు.

అవకాశం లేనివాళ్ళు పలికే చొప్పదంటు కబుర్లు యివన్నీ... నిజంగా మీకే కనుక అవకాశం వస్తే యిలా మాట్లాడరు. ఎగిరి గంతేసి వెళ్ళిపోతారు -అవకాశాన్ని అందిపుచ్చుకుని అన్నాడు అజిత్.

అతని వాదనను సమర్ధించింది మృదుల.

చూడండి... నాకు అవకాశం లేక, రాక నేను ఈ కబుర్లు చెప్పడంలేదు. మీకు తెలుసా... నాకు ఆఫర్ వస్తే నేనే వదిలేసుకున్నాను. తమ పిల్లల యిష్టాన్ని కాదనలేకో, లేదా వాళ్ళు బాగా సంపాదించి గొప్పవాళ్ళు అవుతారన్న ఆశతోనో మనసుల్నీ, మమతల్నీ చంపేసుకుని ఒప్పుకుంటున్నారు ఈ తల్లిదండ్రులు. ఎంతమంది మనస్ఫూర్తిగా, సంతోషంగా తమ పిల్లలకు దూరంగా వుంటున్నారు. ఇప్పటి యువతలోనూ, చాలామంది తల్లిదండ్రులలోనూ కూడా 'అమెరికా వెళ్ళడం' అనేది ఓ క్రేజ్, స్టేటస్ సింబల్ అయిపోయింది. ఇంకా చెప్పాలంటే... పెళ్ళి చేసి పంపే ఆడపిల్లల తండ్రులూ... తమ పిల్ల తమకు దూరమైనా బాధలేదు కానీ... అత్తవారింటికీ, అత్తింటి మనుషులకూ దూరంగా... తన భర్త మీద... అతని సంపాదన మీద ఏకైక హక్కుదారిణిగా ఉంటే చాలన్న ధోరణి కూడా బాగా. ప్రబలిపోయింది.

కన్న పాపానికి కొడుకులకు చదువులూ, పదవులూ కొనిపెట్టడానికి అన్నీ కోల్పోయి, అవసాన దశలో యిబ్బందుల పాలవుతున్న తల్లిదండ్రులకు వీళ్ళు చేస్తున్నదేమిటి? అమెరికా డాలర్లతో కొనిచ్చే నగిషీలున్న చేతికర్రలూ, చిన్న చిన్న బహుమతులు... ఆసరా కావాలనుకుంటే అమెరికా నగిషీ కర్రలే అక్కర్లేదు. స్వదేశ చేపాటి కర్రలే చాలు. ఏ తల్లితండ్రులైనా మనస్ఫూర్తిగా కోరుకునేదీ, యిష్టపడేదీ తమ పిల్లల చేతి ఆసరా, కంటిచూపు, చల్లని ఆప్యాయత, పలకరింపు.

ఏవీ... ఎక్కడున్నాయి యివన్నీ... తల తాకట్టు పెట్టి.. అష్టకష్టాలూ పడి పెద్ద చదువులు చదివించడం... వారినీ... వారి చదువునీ... తెలివితేటల్నీ యింకో దేశం అభివృద్ధి చెందడానికి ధారాదత్తం చేసి అమ్ముడుపోవడం. అవే శక్తియుక్తులను స్వదేశాభివృద్ధికి ఉపయోగిస్తే... దేశ ప్రగతి సాధించవచ్చు... కన్నవారి కళ్ళల్లో వెలుగులూ చూడచ్చు... అలుపు తీర్చుకుందుకే అన్నట్లు ఆగాడు ఓ క్షణం.

అజిత్ ముఖం మాడిపోయింది.

మృదుల మెరిసే కళ్ళతో సాలోచనగా వింటోంది.

సత్యం మాష్టారు ఆనందంతో పులకించిపోయారు.

నెమ్మదిగా తనను తాను సంబాళించుకుని... సారీ అజిత్! నేను ఎక్కువగా ఆశపడ్డానా... నేను మిమ్మల్నొక్కర్నే కామెంట్ చెయ్యడానికి అనడం లేదు. నేడు యువత, పెరటిచెట్టు... ఎందుకూ పనికిరాని చందంగా తయారవుతున్నాం. స్వదేశానికీ, అయినవారికీ కాకుండాపోయి కాసులకు అమ్ముడుపోతున్నాం. అదే నా బాధ.. మిమ్మల్నేమైనా హర్టు చేస్తే ప్లీజ్... ఎక్స్ట్రీమ్లీ సారీ -అన్నాడు గోపీకృష్ణ.

ఓకే.. లీవిట్... ఆల్ ది బెస్ట్ అజిత్... ఈసారి వచ్చినప్పుడు అమెరికా నుంచి మాకేమయినా

తీసుకురండి... వాతావరణాన్ని తేలిక చేయడానికి అంది మృదుల.

అజిత్ ముఖం గంటు పెట్టుకుని వెళ్ళిపోయాడు.

రోజులు గడుస్తున్నాయి.

సత్యంగారు గోపీ వాళ్ళ అమ్మగారితో మాట్లాడేరు. ఆవిడ సంతోషంగా వాళ్ళ పెళ్ళికి ఒప్పుకున్నారు. ఇంకా ముహూర్తాలు పెట్టుకోవడమే తరువాయి.

ఓ రోజు అర్జంటుగా రమ్మని మృదుల ఫోను...

ఏమైై వుంటుందో అని గాభరాగా పరిగెత్తుకొచ్చాడు గోపీ...

సీరియస్‌గా ముఖం పెట్టుకు కూర్చున్న సత్యం గారినీ, ప్రక్కనే పడక కుర్చీలో కూర్చుని రిలాక్స్‌డ్‌గా పుస్తకం చదువుకుంటున్న మృదులనీ చూడగానే సగం టెన్షన్ తగ్గింది గోపీకి.

అమ్మయ్య... ఇద్దరూ బాగానే ఉన్నారు కదా... ఏమైందో అని హడలిపోయాను... ఇంతకూ... ఎందుకు అర్జంటుగా రమ్మని ఫోను చేశావు... మాష్టారేమిటి అలా వున్నారు? – ఆందోళనగా అడిగాడు గోపీ..

ముందీ స్వీట్ తీసుకో... చెబుతా... అంటూ స్వీట్ ప్యాకెట్ గోపీ ముందు పెట్టింది మృదుల.

ఏమిటి విశేషం... అంటూ స్వీట్ తీసుకున్నాడు గోపీ.


నాకు ఫారెన్ ఛాన్స్ వచ్చింది... గోపీ ముఖంలోకి చూస్తూ అంది మృదుల.

అదేమిటి? నువ్వు ఫారెన్ వెళ్ళడమేమిటి? ఆశ్చర్యంగా... వినకూడనిది ఏదో విన్నట్లు అడిగాడు గోపీ...

అంటే... నాకు ఫారెన్ ఛాన్స్ రావడమేమిటనా? లేకపోతే నేను ఫారెన్ వెళ్ళడమేమిటనా... కొట్టినట్లు అడిగింది మృదుల.

అబ్బాయి యిక్కడుంటే... నాలుగు రోజుల్లో ముహూర్తాలు పెట్టుకోబోతూ యిప్పుడు ఈ ఫారెన్ గోలేమిటీ... కోపంగా అడిగాడు సత్యంగారు.

నేనీవేళే వెళ్ళిపోవడంలేదు. త్వరలో ముహూర్తాలు పెట్టుకునే... పెళ్ళి చేసుకునే వెడతా... మా బ్యాంక్ ఓవర్‌సీస్ బ్రాంచి ఓపెన్ చేసింది. ఫారెన్ ఎక్స్ఛేంజి డిపార్టుమెంటులో బాగా అనుభవమున్న దానిననీ, వెల్ క్వాలిఫైడ్ అనీ నన్ను సెలక్టు చేశారు. ఎన్ని టెస్ట్‌లు... ఎంత స్క్రూటినీ అయి సెలెక్టయ్యానో తెలుసా... గర్వంగా అంది మృదుల.



## డెమోక్రసీ

ప్రపంచంలో కెల్లా
పగిలిన పెద్ద 'అద్దం' మన
ప్రజాస్వామ్యం
తొంగి చూస్తే...
ప్రజల మూతి ఓ చోట
ప్రభుత్వ ముక్కు మరోచోట

–శిల్పా జగదీష్

మరి నువ్వెళ్ళిపోతే మీ బాబాయ్... కనీసం ఆయన కోసమైనా ఉండవా అన్నట్లు అడిగాడు గోపీ...

నా మాటకేం లే... కన్నకొడుకే కాదని వెళ్ళిపోయాడు. నా బ్రతుకెలాగో ఈడ్చేస్తాను. కానీ గోపీ మాట ఏమిటి? నిన్ను పెళ్ళి చేసుకుని హాయిగా ఉండాలనుకుంటున్న అతని కలలన్నీ ఏ గంగలో కలిపావో చెప్పు... చాలా కోపంగా అంటున్న అతని మాటలకు అడ్డువస్తూ...

బాబాయ్... గోపీ వాళ్ళ బ్యాంక్‌కి కూడా అక్కడ బ్రాంచి వుంది. ఒకవేళ అది కాకపోయినా అతనికి అక్కడ ఏదైనా బ్యాంక్‌లో జాబ్ ఈజీగా దొరుకుతుంది... అదెంత పని అన్నట్లు చెప్పేసింది మృదుల.

కొట్టినట్లు చూశాడు గోపీ... నేనెందుకు వస్తానక్కడికి అంటూ...

మరి నేను వెడుతున్నాగా... తను వెడితే అతనూ రావాలి అన్నట్లు అంది మృదుల.

నేనెక్కడికీ రాను. నా తల్లిని ఒంటరిదాన్ని చేసి... ఫారెన్ వెళ్ళే అగత్యం, ఆలోచనా రెండూ నాకు లేవు... పదునుగా పలికింది గోపీ కంఠం.

మరి నే వెడతాగా... సందేహంగా చూసింది మృదుల...

అది నీ యిష్టం. నా యిష్టం తెలిసీ... నువ్వు అదే కోరుకున్నావంటే నీకు నాతో జీవితం కంటే ఫారెన్ ఛాన్సే ముఖ్యం అన్నమాట. నీ జీవితం నీ యిష్టం... ఇంక చెప్పేదేమీ లేదు అన్నట్లు చూశాడు. గోపీ...

అలా అనకు... మీ అమ్మగారిని నా స్వంత చెల్లెల్లా చూసుకుంటాను. నేనున్నంత వరకూ ఏ లోటు లేకుండా... ఎక్కడ మృదులతో పెళ్ళి వద్దంటాడో అని గాభరాగా అన్నారు సత్యం మాష్టారు.

అరె... ఎందుకంత వర్రీ అవడం... బోలెడు ఓల్డేజి హోమ్‌లున్నాయి. ఆంటీ... మీరు కూడా అందులో చేరచ్చు బాబాయ్... మీకు కాలక్షేపం అవుతుంది. సెక్యూరిటీ వుంటుంది. సింపుల్‌గా అంది మృదుల.

స్టాపిట్ మృదులా... ఇంకొక్క మాట అంటే చంపేస్తాను... నీ యిష్టం వచ్చినట్లు నువ్వు ఊరేగు. మీ అమ్మనూ, మాష్టారినీ చూసుకోవడానికి నేనున్నాను. నాకు ఈ పెళ్ళీ వద్దు... నువ్వు వద్దు.. ఫారెన్ ఛాన్స్ వద్దు... ఖంగుమంది గోపీ కంఠం.

బాబూ గోపీ... అంటూ ఏదో చెప్పబోయిన మాష్టారిని మాట్లాడనీయలేదు గోపీ... పోనీలెండి మా ఇద్దరికీ రాసిపెట్టి లేదు... అంటున్న గోపీని వంగి చటుక్కున ముద్దు పెట్టింది మృదుల. అక్కడ బాబాయ్ ఉన్నాడన్నమాట కూడా మరచి.

అయోమయంగా చూస్తున్న గోపీతో... మొద్దబ్బాయ్, నాకు ఫారెన్ ఛాన్స్ లేదు గాడిదగుడ్డూ లేదు. అబ్బాయిగారివి ఒట్టి ప్రగల్భాలా... లేక నిజంగా మాట మీద నిలబడతారా అని చిన్న డ్రామా... ఎలావుంది నా యాక్షన్... గట్టిగా నవ్వుతూ అంది మృదుల...

యూ... నాటీ... నిన్నూ... అంటూ మృదులను దగ్గరకు లాక్కున్నాడు గోపీ...

ఎంత గాభరా పెట్టావో తెలుసా... నిన్ను వదులుకోవాలంటే ఎంత నరకం అనిపించిందో తెలుసా...

చాల్లే అమ్మా... నువ్వూ... నీ ప్రాక్టికల్ జోక్స్... ఎంత హడలిపోయానో తెలుసా... అన్న సత్యం మాష్టారి మాటలతో... స్పృహలో కొచ్చి చటుక్కున మృదులను వదిలేశాడు గోపి.

సో... మీ ఆశయం కోసం... కన్నవాళ్ళకూ, పెద్దవాళ్ళకూ చేదోడువాదోడుగా ఉండాలనే, చేయూతనివ్వాలనే మీ సిద్ధాంతం కోసం ప్రేమా... పెళ్ళీ కూడా వదులుకోవాలనుకున్న యూ ఆర్ రియల్లీ గ్రేట్ అంటూ అభినందించారు సత్యం మాష్టారు.

వాళ్ళ పెళ్ళి జరిగి... హాయిగా... ఆనందంగా... అన్యోన్యంగా కళ్ళముందే తిరగడం చూసి ఆ పెద్దవాళ్ళిద్దరి ముఖంలో ఆనందం... వెలుగూ... పిల్లల ఆలంబనలో నిశ్చింతగా సాగిపోతున్న వాళ్ళ జీవితం... కన్నవాళ్ళకూ... పిల్లలకూ కూడా జీవితం సార్ధకమయితే... ఏం కావాలి యింక.

○